ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శనివారం 08-08-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక : 51 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## ఉగ్రకుట్ర కేసులో ప్రకంపనలు

- జంతర్‌మంతర్ కేసుతో బదిలీ
- అమృత్‌సర్ సీపీకి ట్రాన్స్‌ఫర్
- వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
- బీజేపీ అనుమానాలకు బలం?
- ప్రభుత్వం స్పష్టీకరణ విడుదల
- బదిలీపై కొత్త వివాదం



**న్యూస్ డెస్క్, 07 ఆగష్టు (ఇది కద నిజం):** జంతర్ మంతర్ నిరసనలపై అమృత్‌సర్ పోలీస్ కమిషనర్ గుర్‌ప్రీత్ సింగ్ భుల్లార్ చేసిన వ్యాఖ్యలు పంజాబ్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇప్పుడు భుల్లాన్‌ను ఆమ్ ఆద్మీ పార్టీ సర్కార్ బదిలీ చేసింది. దీనిపై బీజేపీ ప్రశ్నల్ని లేవనెత్తింది. కొద్దిరోజుల క్రితం అమృత్‌సర్ పోలీసులు పాకిస్తాన్ ఐఎస్ఐ మద్దతుతో పనిచేస్తున్న ఉగ్రవాద మాడ్యుళ్లపై కీలక ఆపరేషన్ నిర్వహించారు.

2లో

## ఉగ్ర ప్రచురణలకు మహారాష్ట్ర చెక్

- 114 తీవ్రవాద ప్రచురణలపై మహారాష్ట్ర నిషేధం
- ఉగ్ర భావజాల ప్రచారంపై ప్రభుత్వ కఠిన చర్యలు
- అధికారిక గెజిట్‌తో నిషేధ ఉత్తర్వులు జారీ
- యువతను రెచ్చగొట్టే ప్రచారానికి చెక్
- ముద్రణ, పంపిణీదారులపై చట్టపరమైన చర్యలు
- దేశ భద్రత దృష్ట్యా కీలక నిర్ణయం
- ఉగ్రవాద అనుబంధ ప్రచురణలపై ఉక్కుపాదం

2లో

## ఎస్సీ, ఎస్టీలకు యథాతథ రిజర్వేషన్లు

- ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ వర్తించదన్న కేంద్రం
- సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్ దాఖలు
- ఓబీసీ విధానం ఎస్సీ, ఎస్టీలకు కాదని స్పష్టం
- సామాజిక వెనుకబాటుతనం భిన్నమన్న కేంద్రం
- రాజ్యాంగ హక్కుల పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యం
- పిటిషన్లను కొట్టివేయాలని కేంద్రం విజ్ఞప్తి
- రిజర్వేషన్లపై కేంద్రం కీలక వైఖరి వెల్లడింపు

2లో

# దస్తావేజులు నకిలీ దందా అసలైనది!




- ఎన్వోసీ మాఫియా బట్టబయలు!
- ఫైర్ సేఫ్టీ పేరుతో భారీ దగా
- కాలేజీలకు ఫేక్ అనుమతుల వరద
- ఇంటర్ బోర్డులో అవినీతి కలకలం
- ముడుపులతో నడిచిన అఫిలియేషన్లు
- భద్రతను పణంగా పెట్టిన కాలేజీలు
- నకిలీ ఎన్వోసీలపై సర్కార్ సీరియస్
- అధికారులపై విచారణకు రంగం సిద్ధం
- విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**న్యూస్ డెస్క్, 07 ఆగష్టు (ఇది కద నిజం):** రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీల అనుమతులు, ఫైర్ ఎన్వోసీల వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మొదట చిన్నదిగా కనిపించినా ఈ బోగస్ సర్టిఫికెట్ల వ్యవహారం చినికిచినికి గాలివానలా మారి మొత్తం ఇంటర్ మీడియట్ బోర్డునే చుట్టుముడుతున్నది. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ సాగిన ఈ దందా, అధికారుల లంచాల వాటాల్లో తేడాలు రావడంతోనే రచ్చకెక్కింది. ఐదారేళ్లుగా కనీస నిబంధనలు పాటించని, కమర్షియల్ బిల్డింగ్ లో నడుస్తున్న కాలేజీలకు అధికారులు అనుమతిస్తూ వచ్చారు. అలాంటి కాలేజీలే ఇప్పుడు ముడుపులు ముట్టజెప్పి నకిలీ ఎన్ఓసీలు సమర్పించాయని తెలుస్తున్నది. ఫైర్ ఎన్వోసీల వ్యవహారం క్యూర్ పరిధిలోని డీఐఈఓలు, ఇంటర్ బోర్డులోని ముగ్గురు అధికారులకు తెలిసే కొన్నేళ్లుగా కొనసాగుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

మిగతాది 2 లో..

## చాందీపూర వైరస్‌తో దేశంలో కలకలం

- 22 మంది చిన్నారులు బలి
- మరో ఏడుగురి పరిస్థితి విషమం
- సాండ్‌ఫ్లై ద్వారా వైరస్ వ్యాప్తి
- కేంద్ర బృందం రంగంలోకి
- గుజరాత్‌లో హెల్త్ అలర్ట్




2లో

**న్యూస్ డెస్క్, 07 ఆగష్టు (ఇది కద నిజం):** గుజరాత్‌లో 'చాందీపూర' వైరస్ కలకలం రేపుతోంది. ఈ ప్రాణాంతక వైరస్ బారిన పడి ఇప్పటివరకు ఏకంగా 22 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషయాన్ని గుజరాత్ ఆరోగ్య శాఖ మంత్రి ప్రఫుల్ పన్సేరియా అధికారికంగా ధృవీకరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 184 అనుమానిత కేసులు నమోదు కాగా, అందులో 35 మందికి వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.

## త్వరలో డిజిటల్ అసెంబ్లీ ప్రారంభం

- పేపర్‌లెస్ పాలనకు శ్రీకారం
- 80 లక్షల ఇళ్లకు టీ-ఫైబర్
- ఏఐతో ప్రభుత్వ సేవల విస్తరణ
- రియల్‌టైమ్ గవర్నెన్స్ డ్యాష్‌బోర్డ్
- డిజిటల్ తెలంగాణ దిశగా అడుగులు



**న్యూస్ డెస్క్, 07 ఆగష్టు (ఇది కద నిజం):** రాష్ట్రంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పాలనను మరింత వేగవంతం, పారదర్శకం చేసేందుకు ప్రభుత్వం అనేక విప్లవాత్మక డిజిటల్ కార్యక్రమాలను చేపడుతోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. శాసనసభ, మండలి వ్యవహారాలను సంపూర్ణంగా డిజిటలైజ్ చేస్తూ త్వరలోనే డిజిటల్ అసెంబ్లీ, డిజిటల్ కౌన్సిల్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. GOVconnect, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ (మీసేవ) సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన "ఏఐ ట్రాన్స్‌ఫార్మేషన్ కాంక్లేవ్ (తెలంగాణ)"ను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రసంగించారు. డిజిటల్ ఆఫీస్ ప్రాజెక్ట్ ద్వారా ప్రభుత్వ శాఖల్లో పేపర్ లెస్ పాలనకు పెద్దపీట వేస్తున్నామని, నకిలీ పత్రాలకు తావులేకుండా భద్రమైన బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల సేవలను త్వరలో అందుబాటులోకి తేనున్నట్లు ప్రకటించారు.

2లో

## నాగార్జునసాగర్‌లో వరుణ యాగం



2లో

- ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో వరుణ యాగం
- రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్ష
- యాదగిరిగుట్ట వేద పండితులతో శాస్త్రోక్త నిర్వహణ
- యాగ ఏర్పాట్లను సమీక్షిస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్

## చంద్రుణ్ణి ఢీకొట్టిన స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ రాకెట్



2లో

- గంటకు 8,700 కిలోమీటర్ల వేగంతో ఢీకొట్టు
- చంద్రుడిపై కొత్త భారీ క్రేటర్ ఏర్పాటైంది
- ఢీకొన్న ప్రాంతాన్ని చిత్రీకరించిన దానురి ఆర్బిటర్
- సోడియం, లిథియం వాయువుల ఆనవాళ్లు గుర్తింపు
- భూమికి ఎలాంటి ప్రమాదం లేదన్న శాస్త్రవేత్తలు
- అంతరిక్ష పరిశోధకులను ఆకట్టుకున్న అరుదైన ఘటన

## వందేమాతరం ఇక జాతీయ గీతమే




2లో

- వందేమాతరానికి రాష్ట్రపతి ఆమోదముద్ర
- చట్టరూపం దాల్చిన కీలక బిల్లు
- అవమానిస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో గౌరవం తప్పనిసరి
- వందేమాతరం ఆలాపనకు కొత్త నిబంధనలు
- దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

## సునేత్రా-పీకే భేటీ కలకలం

- కూటమి ధర్మం పాటించాలి
- బీజేపీ నుంచి గట్టి హెచ్చరిక
- మహాయుతిలో చీలిక భయమా?
- పార్టీ బలోపేతంపై పీకే సలహాలు
- భేటీపై రాజకీయ చర్చ
- మహారాష్ట్ర రాజకీయాల్లో కొత్త మలుపు




2లో

**న్యూస్ డెస్క్, 07 ఆగష్టు (ఇది కద నిజం):** బిహార్‌లోని బంకీపూర్ ఉప-ఎన్నికల్లో విజయం సాధించిన ప్రశాంత్ కిషోర్‌తో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం , నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునేత్రా పవార్ భేటీ రాజకీయ వర్గాల్లో చర్చ రేపుతోంది. ఈ నేపథ్యంలో మహాయుతి కూటమికి ముప్పు తెచ్చే పనులు చేయొద్దని సునేత్రాకు మహారాష్ట్ర బీజేపీ మంత్రి చంద్రశేఖర్ బవాన్కులే హితవు పలికారు. 'కూటమిలో చీలిక తెచ్చే ఏ నిర్ణయాన్ని తీసుకోవద్దు' అని మరాఠా రెవెన్యు మంత్రి సూచించారు. "ఇది వాళ్ల పార్టీ అంతర్గత వ్యవహారం. అయితే, మహాయుతి కూటమిలో ఉంటూ.. భాగస్వామ్య పక్షాలలో అనుమానాలు రేకెత్తించేలా లేదా ఏ పార్టీకైనా నష్టం కలిగించేలా ప్రవర్తించకూడదు.. అందరూ కూటమి ధర్మాన్ని పాటించాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు.

పీకేతో భేటీకి కారణం ఏంటి?

ప్రస్తుతం మహారాష్ట్ర మహాయుతి సర్కారులో బీజేపీతో పాటు సునేత్రా పవార్ నాయకత్వంలోని ఎన్‌సీపీ, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన కూటమి భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. "ఆమె ప్రశాంత్ కిశోర్‌ను ఎందుకు కలిశారనే దానిపై నేను ఎక్కువగా మాట్లాడను..కానీ కూటమిలో అపనమ్మకం లేదా మనస్పర్థలు కలిగించేలా ఎవరూ ప్రవర్తించరాదు" అని మంత్రి చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు.

దక్షిణ ముంబయిలోని తన అధికారిక నివాసం 'దేవ్‌గిరి'లో ప్రశాంత్ కిషోర్‌తో సునేత్రా పవార్ భేటీ అయినట్టు ఎన్సీపీ నేత సంజయ్ ఖోడ్కే ధ్రువీకరించారు.

## 'మెటా'కు దెబ్బమీదదెబ్బ

- మెటాపై రూ.7,800 కోట్ల భారీ జరిమానా
- పిల్లల భద్రత నిర్లక్ష్యమే కోర్టు ఆగ్రహం
- టీనేజర్ల మానసిక ఆరోగ్యానికి నష్టం ఆరోపణలు
- బాధిత యువత చికిత్సకు జరిమానా నిధులు
- కోర్టు తీర్పుపై పైకోర్టుకు మెటా అప్పీల్



# పాతబస్తీలో బంగారు బోనం ఎత్తిన నటి నిహారిక కొణిదెల



ఇది కద నిజం,హైదరాబాద్: నగరంలోని చారిత్రాత్మక మీర్ ఆలం మండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో జరుగుతున్న 217వ వార్షిక బోనాల మహోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల వేడుకల్లో ప్రముఖ సినీ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ సాంప్రదాయాల నడుమ ఆమె తొలిసారిగా తలపై "బంగారు బోనం" ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. సాంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి, భక్తిశ్రద్ధలతో నిహారిక బోనం ఎత్తుకున్న దృశ్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అందించిన తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం నిహారిక మాట్లాడుతూ భాగ్యనగర సంస్కృతికి ప్రతీక అయిన బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం, అందులో తొలిసారిగా మహంకాళి అమ్మవారికి బంగారు బోనం సమర్పించే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమని, చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఎచ్. శ్రీకాంత్, రాహుల్ గబ్బర్ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# తార్నాక అభివృద్ధికి సంపూర్ణ సహకారం



ఇది కద నిజం,సికింద్రాబాద్ : తార్నాకలో వివిధ అభివృద్ధి పనులను తామే ప్రారంభించామని, స్థానికుల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు. తార్నాక అసోసియేషన్ ఫర్ సర్విస్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) నూతన కమిటీ సభ్యులు శుకరవరం సీతాఫలమండీ లోని క్యాంపు కార్యాలయంలో పద్మారావు గౌడ్ తో సమావేశమయ్యారు. ఆయనను సత్కరించారు. టాస్క్ అధ్యక్షురాలు సీ. మంజుల, ప్రధాన కార్యదర్శి దస్త గిరి అలీ, నేతలు ముజాహిద్, ఖలీద్, రామ్మోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అధ్యక్షురాలు మంజుల నూతన కమిటీ సభ్యులను పద్మారావు గౌడ్ అభినందించారు. తార్నాక అభివృద్ధిలో తమ పాత్ర కొనసాగుతుందని, తమ సమస్యలకు సీతాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని పద్మారావు గౌడ్ సూచించారు.

# పిట్లంలో ఉచిత కంటి పరీక్షల శిబిరానికి విశేష స్పందన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా పిట్లం: ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరంలో మొత్తం 67 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కంటి శుక్లాల శస్త్రచికిత్స అవసరమైన 8 మందిని బాన్సువాడ లయన్స్ కంటి ఆస్పత్రికి పంపించారు. 23 మందికి కళ్లద్దాలు సూచించగా, మెరుగైన వైద్య చికిత్స కోసం మరో ఇద్దరిని సరోజినీ దేవి కంటి ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రమోహన్ మాట్లాడుతూ కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరాన్ని నేత్ర వైద్యాధికారి బి. హరికిషన్ రావు పర్యవేక్షించగా, ఆస్పత్రి సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

# బొల్లకపల్లిలో ఘనంగా ఉరుదేవుళ్ల పండుగ



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బొలక్పల్లి గ్రామంలో ఉరుదేవుళ్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి కులానికి చెందిన ఆరాధ్య దైవాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంలో కళకళలాడగా, జై భవాని నినాదాలతో పండుగ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ శిబిరం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డా. వి. సారిక, ఎస్‌ఏ ప్రమోద్ కుమార్, ఐఈఆర్‌పీ ఎం. కమల్ కిషోర్ పాల్గొని చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఫిజియోథెరపీ సేవలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# గ్రామాలే దేశ భవిష్యత్తు.. గ్రామ స్వరాజ్యమే ప్రత్యామ్నాయం

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ మాజీ డైరెక్టర్ వి.డి. రాజగోపాల్‌తో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ భేటీ



ఇది కద నిజం,హైదరాబాద్:

రాష్ట్రంలో గ్రామాలు నిర్లక్ష్యానికి గురవడం, సహజ వనరుల దోపిడీ, కేంద్రీకృత పాలన కారణంగా గ్రామీణ వ్యవస్థ క్షీణిస్తున్న నేపథ్యంలో, గ్రామ స్వరాజ్య ఉద్యమానికి మేధావులు, నిపుణుల మద్దతు కూడగట్టే ప్రయత్నంలో భాగంగా జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ మాజీ డైరెక్టర్ వి.డి. రాజగోపాల్ ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ స్వరాజ్యంపై వారి అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాసాని శ్రీనివాసరావు గౌడ మాట్లాడుతూ, దశాబ్దాలుగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు గ్రామాలను కేవలం ఓట్ల కేంద్రాలుగా మాత్రమే చూసాయని, గ్రామాలను స్వయం సమృద్ధి వైపు నడిపించే దిశగా చిత్తశుద్ధితో పనిచేయలేదని విమర్శించారు. కోట్లాది రూపాయల అభివృద్ధి పేరుతో ప్రచారం చేసినా, గ్రామాల్లో నిరుద్యోగం, వలసలు, రైతు కష్టాలు, వృత్తిదారుల సంక్షోభం తగ్గలేదని అన్నారు. "గ్రామాల అభివృద్ధి కోసం పై నుంచి ఆదేశాలు కాదు గ్రామ ప్రజలే నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ రావాలి. అదే గ్రామ స్వరాజ్యం. గ్రామ సంపద గ్రామానికే ఉపయోగపడాలి. సహజ వనరులపై స్థానిక ప్రజలకే ప్రాధాన్యత ఉండాలి. అధికార వికేంద్రీకరణ ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. వి.డి. రాజగోపాల్ గ్రామాభివృద్ధి, సహజ వనరుల పరిరక్షణ, శాస్త్రీయ ప్రణాళిక, పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. గ్రామాల బలోపేతమే రాష్ట్రాభివృద్ధికి పునాది అని అభిప్రాయపడ్డారు. కేవీఎస్ఆర్ గౌడ మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్ ఉద్యమం ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, ఇది గ్రామాల ఆత్మగౌరవాన్ని తిరిగి తీసుకురావడానికి జరుగుతున్న ప్రజా ఉద్యమమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మేధావులు, మాజీ అధికారులు, రైతు నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువతతో వరుస సమావేశాలు నిర్వహించి గ్రామ స్వరాజ్య భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని వెల్లడించారు. "గ్రామం బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది. గ్రామ స్వరాజ్యమే తెలంగాణకు, దేశానికి శాశ్వత ప్రత్యామ్నాయం" అని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పిలుపునిచ్చారు.

# సామాజిక న్యాయ తెలంగాణ రథసారధిగా కవితకే ప్రజల ఆమోదం

## సామాజిక సంకల్ప సభ ద్వారా తన సంకల్పం చాటిన టీఆర్ఎస్ చీఫ్
## ప్రతి ఒక్క వర్గాన్ని ఆలోచింపజేసిన కవిత సందేశం
## సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ గ్రాండ్ సక్సెస్
## టీఆర్ఎస్ నేతలు రూప్ సింగ్, ఇస్మాయిల్




ఇది కద నిజం,హైదరాబాద్ :

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ద్వారానే తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని తెలంగాణ రక్షణ సేన నాయకులు రూప్ సింగ్, ఇస్మాయిల్ అన్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడారు. గురువారం సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ ద్వారా కవిత మాట్లాడిన అంశాలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశాయని వారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తున్నాయని వారు మండిపడ్డారు. కేవలం కవిత ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్న నమ్మకాన్ని నిన్నటి సభ ద్వారా ప్రజలకు కల్పించారని చెప్పారు. సభను పెద్ద ఎత్తున సక్సెస్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కవిత నాయకత్వంలోనే సామాజిక న్యాయం - రూప్ సింగ్

ఈ రాష్ట్రంలో సామాజిక న్యాయం కవిత ద్వారానే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరూ విశ్వసిస్తున్నారని రూప్ సింగ్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అన్న సోయినే మరిచిపోయాయని ఆయన విమర్శించారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా నిర్వహించలేనంత గొప్పగా సామాజిక న్యాయ తెలంగాణ సభను నిర్వహించటమే కాకుండా...వారికి తన ద్వారానే న్యాయం జరుగుతుందన్న భరోసాను కల్పించారని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్న తన సంకల్పం ఎంత గట్టిదో నిన్నటి సభ ద్వారా కవిత ప్రజలకు చాటి చెప్పారన్నారు. ఈ సభ తర్వాత సామాజిక న్యాయ తెలంగాణ కు రథసారధిగా కవిత గారే ఉండాలని ప్రజలంతా భావిస్తున్నారని రూప్ సింగ్ చెప్పారు. పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఇది ఆరంభం మాత్రమే- ఇస్మాయిల్

సామాజిక న్యాయ తెలంగాణ సాధనలో కవిత గారు నిన్నటి సభ ద్వారా తొలి అడుగు వేశారని ఇస్మాయిల్ అన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు చేపడతారన్నారు. కవిత గారి ఏర్పాటు చేసిన సభను అడ్డుకోవాలని, ఆమె అగ్రకులం అని మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఫెయిల్ చేయాలని భావించిన వారికి కవిత గారు తన ప్రసంగం తో చెంపపెట్టులాంటి సమాధానం ఇచ్చారన్నారు. సామాజిక న్యాయం కోసం చేసిన తీర్మానాల పై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షధ్వనాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గత బీఆర్ఎస్, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్యమకారులు, అమరులను ఆకాంక్షలను విస్మరించాయని ఇస్మాయిల్ మండిపడ్డారు. మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కవిత ముందుకు తీసుకెళ్తుందన్న నమ్మకంలో ప్రజల్లో ఏర్పడిందని చెప్పారు. సామాజిక న్యాయం కోసం గతంలో ఏ పార్టీ కూడా ఆలోచన చేయలేదని ఇస్మాయిల్ గుర్తు చేశారు. సామాజిక తెలంగాణ పట్ల తనకు ఎంతో చిత్తశుద్ధి ఉందో ఈ సభ ద్వారా కవిత చాటి చెప్పారన్నారు. పెద్ద ఎత్తున సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో టీఆర్ఎస్ సీనియర్ నేత రవిచంద్ర పాల్గొన్నారు.

# చేనేత రంగ పరిరక్షణకు అందరూ తోడ్పడాలి

## పిట్లంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహణ



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పిట్లం సర్పంచ్ కుమ్మరి శేఖర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పిట్లం చేనేత సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని శేఖర్ హామీ ఇచ్చారు. అనంతరం "చేనేత వస్త్రాల ప్రాముఖ్యత -- చేనేత రంగం అభివృద్ధిలో ప్రభుత్వం పాత్ర" అంశంపై పిట్లం మండలంలోని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

వ్యాసరచన పోటీల్లో జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల, పిట్లంకు చెందిన సెఫియా టి. జెఫిన్ (10వ తరగతి) ప్రథమ బహుమతి, జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పిట్లంకు చెందిన పి. నిక్షిత (10వ తరగతి) ద్వితీయ బహుమతి, డి. నిఖిత (10వ తరగతి) తృతీయ బహుమతి అందుకున్నారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు: పి. అక్షయ (9వ తరగతి, జెడ్పీహెచ్ఎస్ పెద్దరాంపూర్), బి. శ్రీనిధి (10వ తరగతి, కేజీబీవీ పిట్లం), ఓ. అర్చన (10వ తరగతి, జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల పిట్లం), ఎం. అశ్వంత్ (10వ తరగతి, జెడ్పీహెచ్ఎస్ చిన్నకొడపగల్), సి.హెచ్. విజయలక్ష్మి (9వ తరగతి, జెడ్పీహెచ్ఎస్ పెద్దరాంపూర్), బి. సాయినాథ్ (8వ తరగతి, జెడ్పీహెచ్ఎస్ చిన్నకొడపగల్), యు. నవనీత (10వ తరగతి, కేజీబీవీ పిట్లం).

ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు శపదం రెడ్డి, ఉప సర్పంచ్ అవేజ్, చేనేత సంఘం కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్లు, సంఘ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 10 న మర్లపాడులో రహదారుల దిగ్బంధనం"

- కదలిరండి కార్మిక,కర్షక, కూలీ మైత్రితో: మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)
- కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడమే మోడీ ప్రభుత్వం లక్ష్యం:అర్వపల్లి జగన్మోహన్ రావు(సీపీఎం మండల కార్యదర్శి)
- కరపత్రాలు విడుదల"పంపిణీ"



సత్తుపల్లి/వేంసూరు,ఆగస్టు07(ఇది కద నిజం) న్యూస్: ఆగస్టు 10 న సీఐటీయూ,ఏ.ఐ. కె.ఎస్., ఏ.ఐ.ఏ.డబ్ల్యూ. యు. లు సంయుక్తంగా మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టిన ఆగస్టు 09 స్ఫూర్తితో ఆగస్టు 10 న ఇచ్చిన జైలు బరో కార్యక్రమం సందర్భంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామ సెంటర్ లో రహదారుల దిగ్బంధనం చేయనున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం మర్లపాడు గ్రామంలోని ఆల్ హమాలీ కార్మికుల అడ్డా వద్ద జరిగిన సభలో మల్లూరు మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరిస్తూ మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్లు తెచ్చిందని, దేశానికి అన్నం పెట్టే రైతన్నలను దగా చేస్తూ నూతన విద్యుత్ సంస్కరణలు తెచ్చి ద్రోహం చేస్తుందని,పల్లె పేదలకు కడుపు నింపడానికి తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టానికి గాంధీ పేరు తొలగించి గాంధీజీ నీ హతమార్చిన గాడ్సే పేరు కలుపుతూ వి.బి.జి.రామ్ జీ అని మార్చి చట్టాన్ని పథకంగా మార్చి నిధుల కేటాయింపు లేకుండా దుర్మార్గం చేస్తుందని దేశాన్ని, హక్కులను కాపాడుకోవడానికి కార్మికులు, కర్షకులు, కూలీలు మైత్రితో రాజకీయాలకతీతంగా 10 న పోరాటానికి కదిలిరావాలని పిలుపునిచ్చారు. జయప్రదం కోరుతూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం సీపీఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు మాట్లాడుతూ దేశ ప్రజల హక్కులను కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందని ఐక్య పోరాటాలతో తిప్పి కొట్టాలని,సీపీఎం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో: గజ్జెల్లి సత్యనారాయణ, గజ్జెల్లి వెంకటేశ్వం ׳రావు, కనమాల నాగరాజు, దారా నాగరాజు, నడ్డి ప్రసాద్, నడ్డి వెంకటేశ్వరరావు,దారా శ్రీను, యామవరపు శ్రీను, పూరేటి శ్రీను,కనపర్తి కృష్ణ, వేము రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సినిమా న్యూస్




## బన్నీకి బాలీవుడ్ విలన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వరుసగా భారీ చిత్రాలు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'రాకా' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే క్రేజీ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌తో తన 23వ చిత్రాన్ని ప్రారంభించబోతున్నారు. 'ఏఏ-23' వర్కింగ్ టైటిల్‌తో రాబోతుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపుదిద్దుకోనున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులను వేగవంతంగా పూర్తి చేసుకుంటోంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను విదేశాల్లో, భారీ సెట్లలో చిత్రీకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. కాగా, ఈ సినిమాలో కథ అంతా పవర్ ఫుల్ యాక్షన్ కాన్ఫ్లిక్ట్ డ్రామా చుట్టూనే తిరుగుతుందని టాక్. ఇందులో హీరోయిన్ పాత్ర కంటే యాక్షన్ సన్నివేశాలకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని సమాచారం.

ఈ నేపథ్యంలో, తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఒక సంచలన వార్త సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం.. ఈ చిత్రంలో అల్లు అర్జున్‌కు సరిజోడీగా నిలిచే నెగెటివ్ పాత్రలో బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా లోకేష్ కనగరాజ్ సినిమాల్లో విలన్ పాత్రలు అత్యంత శక్తివంతంగా, ఇంటెన్స్‌గా ఉంటాయి. ఈ సినిమాలో కూడా హీరోతో సమానంగా తలపడే అత్యంత పవర్ ఫుల్ విలన్ క్యారెక్టర్‌ను డిజైన్ చేయనున్నారట. ఇప్పటికే 'కబీర్ సింగ్', 'ఫర్జీ' వంటి ప్రాజెక్ట్‌లతో తన నటనతో అలరించిన షాహిద్ కపూర్ ఈ పాత్రలో కనిపిస్తే సినిమా స్థాయి మరింత పెరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు. అల్లు అర్జున్ – షాహిద్ కపూర్ మధ్య సాగే మైండ్ గేమ్స్, హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టిస్తాయని సినీ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ కాంబినేషన్ వార్త విన్నప్పటి నుంచి నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## సూర్య-మమితా మ్యాజిక్

తమిళ స్టార్ హీరో సూర్య, టాలీవుడ్ సంచలన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో వస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ విశ్వనాథ్ అండ్ సన్స్. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ సినిమా రిలీజ్ కు సిద్ధమైంది. మరో వారం రోజుల్లో మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు. అంతర్జాతీయ స్థాయి షూటర్ పాత్రలో హీరో సూర్య డిఫరెంట్ గా కనిపించగా... అతని కాస్ట్లీ లుక్స్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. దర్శకుడు వెంకీ స్టైల్ మేకింగ్ కూడా ట్రైలర్ కు అందం తీసుకొచ్చింది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఇందులో హీరోయిన్ గా సందడి చేయనున్నారు. ట్రైలర్ లో మమితా బైజు అల్లరి పిల్లగా కనిపించారు. ఆమె చెప్పే డైలాగ్స్ నవ్వులు పూయిస్తున్నాయి. సీనియర్ నటి రాధిక స్పెషల్ రోల్ చేసి, ఎమోషనల్ గా అందరిని ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. జీవి ప్రకాష్ ఇచ్చిన బిజీఎం మ్యూజిక్ అదరగొట్టేసింది. కాగా ఆగస్ట్ 14వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది.




## సౌండ్‌పైనే ట్రోల్స్



టాలీవుడ్ అగ్ర హీరో నేచురల్ స్టార్ నాని వరుస విజయాలతో దూసుకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమా చేస్తున్నాడు. కయాదు లోహర్ హీరోయిన్ గా చేస్తున్న ఈ మూవీలో... కలెక్షన్ కింగ్ మోహన్ బాబు స్పెషల్ రోల్ చేస్తున్నారు. రాఘవ్ జుయల్ కూడా ఇందులో మెరుస్తున్నారు. ఎస్ఎల్ వి సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఆయా షేర్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. సోషల్ మీడియాలో ఈ పాట మారుమోగుతోంది.

ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టీజర్ వదిలారు. ఇందులో నాని యాక్టింగ్ అరాచకంగా ఉంది. అయితే ఈ టీజర్ పైన భిన్న అభిప్రాయాలు వస్తున్నాయి. కొంత మంది బాగుందని చెబుతుంటే... మరికొంతమంది గందరగోళంగా ఉందని పోస్టులు పెడుతున్నారు. వయోలెన్స్ డామినేషన్ ఉన్న టీజర్ లో డైలాగులు సరిగ్గా అర్థం కావడం లేదని విమర్శలు చేస్తున్నారు. చాలా చోట్ల డైలాగ్స్ ను బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ఓవర్ టెక్ చేసిందని స్పష్టం చేస్తున్నారు. టీజర్ సౌండ్ విషయంలో కనీస జాగ్రత్తలు కూడా తీసుకోలేదా ? అని మేకర్స్ ను నిలదీస్తున్నారు. ఈ టీజర్ అర్థం కాక తలలు పట్టుకున్నట్లు మరికొందరు రియాక్ట్ అవుతున్నారు. అయితే నాని అభిమానులు మాత్రం..ఈ టీజర్ కు వందకు వంద మార్కులు వేస్తున్నారు.

## రికార్డులపై స్పైడర్ మ్యాన్ వేట

టామ్ హాలాండ్, జెండాయ నటించిన స్పైడర్ మ్యాన్ బ్రాండ్ న్యూ డే సినిమా థియేటర్లలో దూసుకు వెళ్తోంది. విడుదలైన మొదటి రోజు నుంచి ఇప్పటి వరకు కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. ఈ సినిమా విడుదలైన మొదటి వారంలో రూ.300 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఒక లేటెస్ట్ గా ఈ మూవీ రూ.400 కోట్ల గ్రాస్ మార్క్ చేరుకున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. కేవలం ఎనిమిది రోజుల్లోనే, రూ.400 కోట్లు దాటి, బాలీవుడ్ సినిమా బోర్డర్ 2 రికార్డు బ్రేక్ చేసింది.

ఈ బోర్డర్ సినిమా 8 రోజుల్లో రూ392 కోట్ల వరకు రాబట్టింది. అటు నార్త్ అమెరికాలో కూడా ఈ మూవీ మంచి కలెక్షన్స్ రాబడుతోంది. తొలి వీకెండ్ లోనే అత్యధికంగా 360 మిలియన్ల డాలర్లు కాబట్టి మొదటి స్థానాన్ని కూడా కైవసం చేసుకున్నట్లు చెబుతున్నారు. అటు గ్లోబల్ పరంగా చూస్తే అవెంజర్స్ ఎండ్ గేమ్ రికార్డును దాటి బిలియన్ డాలర్ల క్లబ్ లో చేరిన సినిమాగా స్పైడర్ మాన్ నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా ఇప్పటి వరకు రూ.9600 కోట్లు వసూలు చేసి, ఆల్ టైం రికార్డ్ సృష్టించినట్లు నివేదికలు చెబుతున్నాయి.



## విజయ్‌కు బిగ్ రిలీఫ్

తమిళనాడు ముఖ్యమంత్రి , తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్‌కు న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. ఆయన సతీమణి సంగీత తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో ఈ సుదీర్ఘ వివాదానికి తాత్కాలికంగా తెరపడింది. చెంగల్పట్టులోని కుటుంబ సంక్షేమ కోర్టులో నడుస్తున్న ఈ విడాకుల కేసును సంగీత వెనక్కి తీసుకోవడంతో న్యాయమూర్తి కేసును పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించారు.

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు..

గతంలో అంటే 2025 డిసెంబరు 5న సంగీత చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించి విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జరిగిన ఈ కేసు విచారణకు సంగీత నేరుగా రాకుండా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. విచారణ సందర్భంగా తన విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు ఆమె కోర్టుకు తెలియజేశారు. దీనిపై విజయ్ తరఫు న్యాయవాదులు కూడా ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంతో, న్యాయస్థానం కేసును అధికారికంగా క్లోజ్ చేసింది.

ఈ నిర్ణయం వెనుక కారణమేంటి?

విజయ్ , సంగీతల విడాకుల వ్యవహారం గత కొంతకాలంగా తమిళనాడు రాజకీయాలతో పాటు సినీ వర్గాల్లోనూ తీవ్ర సంచలనం సృష్టించింది. అయితే, హఠాత్తుగా సంగీత ఈ పిటిషన్‌ను ఎందుకు వెనక్కి తీసుకున్నారు అనే దానిపై మాత్రం ఇంకా ఎలాంటి అధికారిక స్పష్టత రావలసి ఉంది. ఇరు కుటుంబాల మధ్య రాజీ కుదిరిందా లేదా ఇతర కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నారా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతానికి సీఎం విజయ్‌కు ఇది పెద్ద ఊరటనిచ్చే అంశంగా మారింది.



## డైలాగ్ వివాదంపై స్పందన



మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన కొరియన్ కనకరాజు సినిమా వివాదంలో చిక్కుకుంది. అలనాటి సీనియర్ ఎన్టీఆర్ ను అవమానించేలా డైలాగ్ ఉందని చిత్ర బృందంపై నందమూరి అభిమానులు మండిపడుతున్నారు. ఎన్టీఆర్ సినిమాలోని డైలాగ్ ను కావాలనే కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ చేసి.. దాన్ని కొరియన్ కనకరాజు సినిమాలో వాడుకున్నారని ఆగ్రహిస్తున్నారు. వెంటనే ఈ సినిమాలో ఉన్న ఎన్టీఆర్ సీన్ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

డైలాగ్ వివాదంపై స్పందించిన వరుణ్

కొరియన్ కనకరాజు సినిమాలో ఎన్టీఆర్ డైలాగ్ పెట్టారన్న వివాదంపై స్వయంగా హీరో వరుణ్ తేజ్ రియాక్ట్ అయ్యారు. సీనియర్ ఎన్టీఆర్ ను తామెక్కడా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ సీన్ నవంబర్ లో షూట్ చేసినట్లు గుర్తు చేశారు. ఈ మధ్య కాలంలో షూట్ చేసిన సీన్ కాదని వెల్లడించారు. తాము ట్రోల్ చేయలేదని.. ఇమిటేషన్ మాత్రమే చేసామని క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు వరుణ్ తేజ్.

గతంలో తాను పవన్ కళ్యాణ్ వకీల్ సాబ్ రోల్ ఇమిటేషన్ చేశానని గుర్తు చేశారు. గతంలో నటుడు సత్య చాలా సీన్లను ఇమిటేట్ చేసినట్లు గుర్తు చేశారు. అటు తమకు ఎవరిని అగౌరవపరిచే ఉద్దేశం లేదని దర్శకుడు గాంధీ కూడా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశాడు. తమకు ఎన్టీఆర్ అంటే ఎంతో గౌరవం అని ప్రకటించారు. ఎవరు ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు.